క్లుప్తంగా

విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిశీలన



రైతులతో మాట్లాడుతున్న ఎస్పీడీసీఎల్ ఓఎస్డీ శ్రీనివాసులు

లింగాల : మండలంలోని తాతిరెడ్డిపల్లె, వెలిదండ్ల విద్యుత్ సబ్‌స్టేషన్లను శనివారం ఎస్పీడీసీఎల్ ఓఎస్డీ శ్రీనివాసులు పరిశీలించారు. ఆయా సబ్‌స్టేషన్ పరిధిలో రైతులతో ఆయన చర్చించారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం, రైతుల స్థితిగతులను ఆయన అడిగి తెలుసుకున్నారు. కొన్ని అనివార్య కారణాల వల్ల విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయం ఏర్పడుతోందని, త్వరలోనే వాటిని అధిగమించి ప్రజలకు, రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో డీఈఈ మోహన్‌రెడ్డి, లింగాల ఏఈ రమేష్‌బాబు, ట్రాన్స్‌కో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత



ఇమామ్‌అలీకి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ చిన్న తిరుపాల్

సింహాద్రిపురం : మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన షేక్ ఇమామ్ అలీ వైఎస్సార్ పింఛన్ లబ్ధిదారుడు 10 రోజుల నుంచి అనారోగ్యానికి గురై అనంతపురం జిల్లా బత్తలపల్లె ఆర్డీటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వలంటీర్ చిన్నతిరుపాల్ ఆసుపత్రికి చేరుకుని ఐసీయూలో ఉన్న ఇమామ్ అలీకి పింఛన్‌ను అందజేశాడు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట



అంకాలమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

వీరపునాయునిపల్లె : మండలంలోని పోచంరెడ్డిపల్లెలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న అంకాలమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల్లో శనివారం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, యరమలపల్లె, మొయిళ్లచెరువు సర్పంచులు సౌజన్యకుమార్‌రెడ్డి, వెంకటరెడ్డి, ఉరుటూరు ఎంపీటీసీ వెంకటరామిరెడ్డి, మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

పులివెందుల టౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు సచివాలయంలో నూతనంగా మంజూరైన పింఛన్ లబ్ధిదారులు రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లయిస్ డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, వార్డు కౌన్సిలర్ కిశోర్, జేసీసీ కన్వీనర్ చంద్రమౌళి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

కొండాపురం సీఐగా వేణుగోపాల్



బాధ్యతలు చేపట్టిన సీఐ వేణుగోపాల్

కొండాపురం : స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా వేణుగోపాల్ శనివారం బాధ్యతలు చేపట్టారు. అనంతపురం జిల్లాలోని యల్లనూరు, పుట్లూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో సీఐగా విధులు నిర్వహిస్తున్న ఆయన ఇక్కడికి బదిలీ అయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న సుదర్శన్‌ప్రసాదు బద్వేల్ రూరల్ సీఐగా బదిలీ అయ్యారు.

వేపచెట్ల నరికివేతపై కేసు నమోదు

కొండాపురం : మండల పరిధిలోని పొట్టిపాడు గ్రామంలో ఉన్న చింత రాజారెడ్డి పొలంలో శనివారం 12 వేపచెట్లను ఇద్దరు నరికి వేయడంతో వారిపై కేసు నమోదు చేసినట్లు కొండాపురం ఎస్ఐ యోగేంద్ర తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు.. పొట్టిపాడు గ్రామానికి చెందిన గౌరీ శంకర్‌రెడ్డి, మార్త పరమేశ్వర్‌రెడ్డిలు రాజారెడ్డి పొలంలోని వేపచెట్లను నరికి వేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఘనంగా మహానేత వైఎస్సార్ వర్ధంతి

పులివెందుల టౌన్ : మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణంలోని స్థానిక ఆర్టీసీ సర్కిల్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ డాక్టర్స్ విభాగపు రాష్ట్ర కార్యదర్శి వైఎస్ అభిషేక్‌రెడ్డిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జోహార్ వైఎస్సార్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్‌యార్డు చైర్మన్ చిన్నప్ప, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, కౌన్సిలర్లు కోడి రమణ, పార్నపల్లె కిశోర్, కొండ్రెలావ్, లక్ష్మీభార్గవి, రంగనాయకులు, బలిజ సంఘ అధ్యక్షుడు గురుప్రసాద్, శ్రీరంగనాథస్వామి, అంకాలమ్మ ఆలయాల చైర్మన్‌లు సుధీకర్‌రెడ్డి, బ్యాటరీ ప్రసాద్, మాజీ ఆలయ చైర్మన్ యార్వ వెంకటసుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రసూల్, వైఎస్సార్‌సీపీ నాయకులు పద్మనాభరెడ్డి, కృష్ణమూర్తి, కోళ్ల భాస్కర్, సూరి, సిద్ధయ్య, శేషయ్య, శ్రీరాములు, కుళ్లాయప్ప, సంపత్, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో ఉన్న మార్కెట్‌యార్డులో మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా తొండూరు మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ చిన్నప్పల ఆధ్వర్యంలో రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మార్కెట్‌యార్డు రోడ్డులో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పులివెందుల ప్రెస్‌క్లబ్‌కు మార్కెట్‌యార్డు చైర్మన్ చిన్నప్ప ఏసీని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రమేష్‌లకు వైఎస్ మధురెడ్డి చేతుల మీదుగా వితరణగా అందజేశారు. అలాగే నల్లపురెడ్డిపల్లెలో వైఎస్సార్‌సీపీ నాయకులు డిష్ వెంకటరెడ్డి, అజ్జుగుట్టు భాస్కర్‌రెడ్డి, రామమల్లేశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో సుంకులమ్మపేటలోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. అలాగే స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలను పార్టీ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

వేములలో

వేముల : మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నాగెళ్ల సత్యప్రభావతమ్మ, మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి, జడ్పీటీసీ కె.వెంకటబయపురెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవి, పీసీబీ సభ్యులు మరక శివకృష్ణారెడ్డిలు మహానేత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు మండి మాపీరా, మాజీ సర్పంచ్ మాధురి, డీసీసీ ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, వైఎస్సార్‌సీపీ యువనేత నాగెళ్ల హర్షవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రాధాకృష్ణయ్య, రాఘవరెడ్డి, పోరెడ్డి సుబ్బారెడ్డి, చలపతి, సుబ్బారెడ్డి, మదార్‌వల్లి, నాగభూషణ సర్పంచులు చెన్నారెడ్డి, ఉపసర్పంచ్ జర్మియా, డిష్ గోపాల్, మల్‌రెడ్డి, గంగయ్య, సాంబశివారెడ్డి, బ్రహ్మంరెడ్డి, వెంకటశివారెడ్డి, సూరుడు, గంగులయ్య, గంగాధర, పుల్లారెడ్డి, గంగిరెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో

జమ్మలమడుగు : స్థానిక నారాపురస్వామి ఆలయ సమీపంలోని మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి శనివారం ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. సమైక్యరాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలబడిపోయారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, సింగరయ్య, పోరెడ్డి మహేశ్వరరెడ్డి, రమణారెడ్డి, ముల్లాజానీ, మార్పల్ శ్రీను, పోచిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బడిగించల విజయలక్ష్మిలు నివాళులు అర్పించారు. అలాగే వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు పోరెడ్డి మహేశ్వరరెడ్డి స్వాతి సోషల్ వేల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో హనుమంతరెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : ధన్నవాడ గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి మైలవరం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ధన్నవాడ మహేశ్వరరెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శివరామిరెడ్డి, సుబ్బారెడ్డి, నవీన్‌రెడ్డి, హుసేన్, ప్రకాశం శంకర్‌రెడ్డి, ఈశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే మైలవరం మండల మాజీ ఎంపీపీ అల్లె ప్రభావతి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు.



పులివెందుల మార్కెట్‌యార్డులో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్ మధురెడ్డి, చిన్నప్ప, తదితరులు



జమ్మలమడుగులో రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, నాయకులు



వేములలో మహానేతకు నివాళులర్పిస్తున్న మండల ఇన్‌చార్జి, కన్వీనర్, తదితరులు



కమలాపురంలో విద్యార్థులకు అన్నదానం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కమలాపురంలో..

కమలాపురం : స్థానిక ఎయిమ్ ఫర్ సేవ అనాథ బాలుర ఛాత్రాలయంలో శనివారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్‌సీ పుల్లారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. పార్టీ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సంసబటూరు ప్రసాద్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సీఎస్ నారాయణరెడ్డి, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, మహ్మద్ సాదిక్, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, సుధా కొండారెడ్డి, నిఖిల్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, జయసుబ్బారెడ్డి, మస్తానయ్య, మోనార్క్, హీరామియ్య, గండి భాస్కర్, అంబటి సురేష్, పెద్దచెప్పలి చిన్ని, పి.సుబ్బారెడ్డి, మర్రి సుబ్బన్న, దేవదానం, గౌస్ మోదీన్, విశ్వనాథరెడ్డి, మైసూరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లి : మండల వ్యాప్తంగా మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక వైఎస్సార్ మెమోరియల్ పార్క్ వద్ద ఉన్న విగ్రహానికి వేంపల్లి జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబులరెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, మాజీ జడ్పీటీసీ షబ్బీర్ వలి, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాయచోటి పులివెందుల బైపాస్‌లో ఉన్న విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్, చారిటబుల్ ట్రస్ట్ వారు ఎస్‌ఎఫ్ బాషా ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, హజ్ కమిటీ డైరెక్టర్ మునీర్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఆదినారాయణరెడ్డి, ఎంపీటీసీలు రాజ్‌కుమార్, కటిక చంద్రశేఖర్, వెంకటనారాయణరెడ్డి, నాయకులు రుద్రభాస్కర్‌రెడ్డి, కావలి కృష్ణతేజ, ముత్యాల ఆంజనేయులు, నసీం బాషా, నిస్సార్ బాషా, ఆర్‌ఎల్‌వి ప్రసాద్‌రెడ్డి, షేక్షావలి, వెంకటేష్ పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో

సింహాద్రిపురం : స్థానిక బస్టాండ్, గురిజాల టర్నింగ్, కొత్త కుమ్మరాంపల్లి కాలనీలతోపాటు బలపనూరులో వెలుగోటి చంద్రశేఖరరెడ్డి మహానేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బిదినంచర్ల ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ వెన్నపూస రామమోహన్‌రెడ్డి, బీఎస్ బ్రహ్మానందరెడ్డి, వి.రాజగోపాలరెడ్డి, జి.మల్లికార్జునరెడ్డి, ఎంపీటీసీ జాఫర్, ప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ పి. రామమోహన్, కృష్ణారెడ్డి, మధు, శేఖర్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి, వి.శ్రీనివాసులరెడ్డి, ఆర్.శ్రీనివాసులరెడ్డి, జనార్దన్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ అన్నం సురేష్, మైనారిటీ నాయకులు ఎంఏ బషీర్, ఖాదర్ వల్లి, కో ఆప్షన్ నజీర్, గౌస్, వార్డ్ మెంబర్ మాబుషరీఫ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తొండూరులో..

తొండూరు : మండలంలోని ఇనగలూరు బస్టాప్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి శనివారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో తాలూకా కార్యదర్శి దశరథరామిరెడ్డి, సర్పంచు గంగయ్య, రాష్ట్ర డైరెక్టర్లు రవీంద్రారెడ్డి, సురేష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శశికాంత్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ నాగేశ్వరరెడ్డి, మండల రైతు సంఘం నాయకులు వెంకటరామిరెడ్డి, మండల జేఏసీ కన్వీనర్ రజనీకాంత్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, విష్ణువర్దన్‌రెడ్డి, రామాంజులరెడ్డి, ముకుందారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, కుమార్, బంగారు మునెయ్య, తదితరులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో

వీరపునాయునిపల్లె : స్థానిక పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో మహానేతకు ఘనంగా నివాళులర్పించారు. అలాగే మూడు రోడ్ల కూడలిలోని రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు రామాంజనేయరెడ్డి, రాఘవ యాదవ్, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకంచేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డి.సూర్యనారాయణరెడ్డి, మహమ్మద్‌రఫీ, కౌన్సిలర్లు వై.శ్రీధర్‌రెడ్డి, ప్రశాంత్, షాహిద్, ఎరికలరెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, వెంకటశివారెడ్డి, కేవీ సుబ్బారెడ్డి, జెక్కు చెన్నకృష్ణారెడ్డి, రాజారెడ్డి, వల్రాడెవిడ్, మహబూబ్‌వలి, మహమ్మద్‌షరీఫ్, మస్తాన్‌వలి, సింగిల్‌విండో అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముద్దనూరులో..

ముద్దనూరు : స్థానిక 4 రోడ్ల కూడలిలో మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు. అలాగే పార్టీ కార్యాలయంలో నివాళులర్పించారు. ప్రభుత్వ ప్రాథమిక చికిత్స కేంద్రంలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వరదారెడ్డి, నవజ్యోత్‌రెడ్డి, రమణారెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, సూర్యప్రతాప్, ఖదీర్‌బాషా, శ్రీనివాసులు, భాస్కర్‌రెడ్డి, సుధాకర్, పుల్లయ్య, గోపాలకృష్ణ, ఆకుల రవి, రఘురామిరెడ్డి, పరమేశ్వరరెడ్డి, సిద్ధు, నాగమునాయుడు, మల్వేశ్వరరెడ్డి, బాబయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరులో

చెన్నూరు : స్థానిక పాత బస్టాండులో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గణేష్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకులు హజరత్ , అన్వర్, యువ నాయకులు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, వార్డు మెంబర్ అన్నమయ్య, సీనియర్ నాయకులు గోవింద్‌రెడ్డి, జగన్నాథం, రామాంజనేయులు, కొండపేట నాయకులు ఉదయ్‌కుమార్ (కిట్టు) తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : మండలంలోని అంబకపల్లె, పెద్దకుడాల, మురారిచింతల, వెలిదండ్ల, తదితర గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వెలిదండ్ల సర్పంచ్ మల్లికార్జునరెడ్డి, తాతిరెడ్డిపల్లె సర్పంచ్ మల్లికేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు విశ్వరూప జనార్దన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వేంపల్లెలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సింహాద్రిపురం : బిదినంచర్ల ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



తొండూరు : వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు



వీఎన్‌పల్లెలో వైఎస్సార్‌కు నివాళి అర్పిస్తున్న మండల కన్వీనర్ రఘునాథరెడ్డి



ఎర్రగుంట్లలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎం. హర్షవర్ధన్‌రెడ్డి



ముద్దనూరులో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న తదితరులు



చెన్నూరులో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకోవాలి

పులివెందుల రూరల్ : పట్టణంలోని జేఎన్టీయూ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ వారంరోజుల పాటు స్ట్రక్చరల్ అనాలసిస్ యూజింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ఏపీఎస్ఎస్‌డీఎస్‌సీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ట్రైనర్ ప్రవల్లిక, కళాశాల ప్రిన్సిపాల్ సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణలో విద్యార్థులు బిల్డింగ్ డిజైన్ నైపుణ్యాభివృద్ధిని నేర్చుకోవడం జరిగిందన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ వసుంధర మాట్లాడుతూ ఇలాంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులు మేధాశక్తిని పెంపొందించుకోవచ్చన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం యొక్క ఉపయోగాలు విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మురళీ, దిలీప్‌కుమార్‌రెడ్డి, మనీషా, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న జేఎన్టీయూ విద్యార్థులు

శిక్షణ తరగతులకు అపూర్వ స్పందన

వీరపునాయునిపల్లె : మండలంలోని స్త్రీ శక్తి భవనంలో ఐదు రోజులుగా జరుగుతున్న శిక్షణ తరగతులకు అపూర్వ స్పందన లభిస్తోంది. కార్యక్రమాల్లో భాగంగా శనివారం పుట్టగొడుగుల పెంపకం, సేంద్రీయ ఎరువులు, వాతావరణ ఆధారిత వ్యవసాయం గురించి శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. డాక్టర్ శిల్పకళ మాట్లాడుతూ రైతులు సాగుచేసిన పంటల్లో నిర్వహించాల్సిన సస్యరక్షణ చర్యలు, పుట్టగొడుగుల పెంపకంలో పాటించాల్సిన మెలకువల గురించి వివరించారు. వాతావరణ విభాగం శాస్త్ర వేత్త శ్రీచైతన్య మాట్లాడుతూ వాతావరణ ఆధారిత వ్యవసాయం గురించి పలు సలహాలు అందించడంతో పాటు వాతావరణ సమాచారం గురించి తెలుసుకునేందుకు ఉపయోగించే యాప్‌ల గురించి క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో సామాజిక విభాగం శాస్త్ర వేత్త ప్రశాంతి, సేద్య విభాగపు శాస్త్ర వేత్త సాయిమహేశ్వరి, వెంకటసుబ్బయ్య, మద్దిలేటి రైతులు పాల్గొన్నారు.



నూతన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త చైతన్య

కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

కడప వైఎస్ఆర్ సర్కిల్: బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎ. నాగరాజు పేర్కొన్నారు. శనివారం నగరంలోని సీపీఎం కార్యాలయంలో సీఐటీ యూ రెండు రోజుల వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేయడం దుర్మార్గమన్నారు. కులాల , మతాల మధ్య గొడవలు సృష్టించి ఉద్యోగుల సమస్యలు పట్టించుకోకపోవడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి మనోహర్ పాల్గొన్నారు.

అమ్మలకు ప్రతిరూపం మేరీ మాత

కడప కల్చరల్ : పిల్లలను ఎలా పెంచాలో, ఎలా విద్యాబుద్ధులు చెప్పించాలో, ఎలా వినయ విధేయతలు నేర్పించాలో మరియ మాత ద్వారా మనం తెలుసుకోవాలని మేత్రాసన కోశాధికారి రెవ ఫాదర్ దేవదాసు, రామాపురం విచారణ గురువులు రెవ ఫాదర్ సి హెచ్ జాన్సన్ అన్నారు. కడప ఆరోగ్యమాత పుణ్యక్షేత్రం నవదిన ఉత్సవాలలో భాగంగా ఐదవరోజు శనివారం ఫాదర్ దేవదాస్ దివ్యబలి పూజను సమర్పించగా, సీహెచ్ జాన్సన్ మేరీమాత దివ్య సందేశాన్ని అందజేశారు. ప్రార్థనకు ముందు ప్రత్యేకంగా అలంకరించబడిన తేరులో మేరిమాత స్వరూపాన్ని ఉంచి క్షేత్ర ప్రాంగణంలో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో పుణ్యక్షేత్ర డైరెక్టర్ ఫాదర్ ఎండి ప్రసాదరావు, సహాయ డైరెక్టర్ ఫాదర్ విల్సన్, ఆరోగ్యమాత మదర్లు పాల్గొన్నారు.

వికలాంగులకు నిత్యావసర వస్తువుల వితరణ



జనార్ధన్‌రెడ్డికి బియ్యం మూటలు, ఫ్యాన్లు వితరణగా అందజేసిన ఖలీల్ సౌదాఘర్

పులివెందుల రూరల్ : మండల కేంద్రంలోని దీనబంధు మానసిక వికలాంగుల ఆశ్రమానికి గుంతకల్లు వాసి అయిన పులివెందుల ఎస్ఎంఎస్ చీఫ్ విజిలెన్స్ అధికారి, మాజీ డీఎస్పీ ఖలీల్ సౌదాఘర్ శనివారం ట్రస్ట్ యజమాని జనార్ధన్‌రెడ్డికి మూడు బస్తాలు బియ్యం, మూడు ఫ్యాన్లు, ఒక టేబుల్ ఫ్యాన్‌లను వితరణగా అందజేశారు. జనార్ధన్‌రెడ్డి ఆశ్రమం తరపున ఖలీల్ సౌదాఘర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కన్వీనర్ కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంజన్న ఆలయాల్లో ప్రత్యేక పూజలు

పులివెందుల టౌన్ : శ్రావణ మాసోత్సవాలలో భాగంగా మూడవ శ్రావణ శనివారాన్ని పురస్కరించుకుని అంజన్న ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని తూర్పు ఆంజనేయస్వామి, పడమటి వీరాంజనేయస్వామి, కోతి సమాధి ఆంజనేయస్వామి, పీడబ్ల్యు కాలనీ ఆంజనేయస్వామి ఆలయాల్లో అంజన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

ఘనంగా శ్రావణ శనివార పూజలు

వల్లూరు : శ్రావణ మాస మూడవ శనివారాన్ని పురస్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాలలో పూజలను ఘనంగా నిర్వహించారు. పుష్పగిరి కొండపైనున్న శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో శ్రీ చెన్న కేశవస్వామి, సంతాన మల్లేశ్వరస్వాములకు తెల్లవారు జామున అర్చకులు అభిషేకాలను, అర్చనలను నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. పైడికాలువలోని శ్రీరాజ్యలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో, పెద్దపుత్త, వల్లూరు, గోటూరు, కుమారునిపల్లె, పైడికాలువ, పాపాఘ్ని నగర్ తదితర గ్రామాలలోని ఆంజనేయ స్వామి ఆలయాల్లో పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.



ప్రత్యేక అలంకరణలో తూర్పు ఆంజనేయస్వామి

అంజన్న దర్శనానికి కాలినడకన

వీరపునాయునిపల్లె : శ్రావణమాసం మూడవ శనివారం సందర్భంగా గండి అంజనేయస్వామిని దర్శించుకునేందుకు వీరపునాయునిపల్లె, ఎర్రగుంట్ల, కమలాపురం మండలాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో కాలినడకన తరలివెళ్లారు. ఉదయం నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రహదారి వెంబడి భక్తుల సందడి కనిపించింది. మండల కేంద్రంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలినడకన వెళ్లే భక్తులకు మండలంలోని సంగాలపల్లె వద్ద వెలసిన అంజనేయస్వామి ఆలయం, ఎన్.పాలగిరి క్రాస్ వద్ద వెలసిన కాశిరెడ్డినాయన ఆలయ నిర్వాహకులు అల్పాహారం ఏర్పాటు చేయగా వైఎస్సార్‌సీపీ గల్ఫ్ అధికార ప్రతినిధి జీఎస్ బాబూరాయుడు వాటర్ ప్యాకెట్లను అందజేశారు.



అంజన్న దర్శనానికి కాలినడకన వెలుతున్న భక్తులు